మాదిగలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి

మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి

వర్ధన్నపేట, జనవరి 12 : సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేస్తున్నదని మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బిర్రు మహేందర్ ధ్వజమెత్తారు. మండలంలోని నల్లబెల్లి గ్రామంలో బిర్రు ప్రభాకర్ మాదిగ అధ్యక్షతన జరిగిన కుల సంఘాల సంఘీభావ సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చేపట్టిన 30 ఏళ్ల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. కోర్టును తీర్పు రాగానే రాష్ట్రంలో వెంటనే వర్గీకరణను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంతర్‌రెడ్డి కొంతమంది ఒత్తిళ్లకు తలొగ్గి ఐదు నెలలు గడిచినా ఇంత వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదన్నారు. అందుకే ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వేయి గొంతుకల గర్జన సభను హైదరాబాద్‌లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం గ్రామ స్థాయి నుంచి అన్ని కుల సంఘాల మద్దతు కోరుతూ ప్రత్యేక సంఘీభావ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ మాదిగలకు అండగా నిలుస్తున్నదని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు ముత్యం సంపత్, దుగ్యాల వాసుదేవరావు, దోమకొండ శ్రీనివాస, ఎమ్మార్పీఎస్ నాయకులు గోలి సుధాకర్, డోలి సతీశ్, సురేశ్, మేకల దేవేందర్, ఎండీ యాకూబ్, నర్సింహారావు, కుమారస్వామి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONORABLE ADDL JUNIOR CIVIL JUDGE AT: JANGAON
O.S NO 44 OF 2024

Between:
Sama Vishwanath ...Plaintiff
AND
Ganji Janardhan Reddy ...Defendant

To,
Ganji Janardhan Reddy, S/o Late Ram Reddy, Age:45 years, Occ: Business, R/o H.No. 1-7-1005, Advocates Colony, Hanamkonda, Warangal Dist, & Flat NO.502, Abhaya residency, 1-7-752, Shanthi Nagar, Subedari, Hanamkonda. T- State.

NOTICE

Please take notice that the above named plaintiff have filed the above sult against you for recovery of money, the Hon'ble court Issued summon to your above mentioned residential address, but the same has returned with the endorsement no such person, due to that the said summons were returned and un served to you, the above sult is posted for your appearance In the above said court on 13-02-2025 by 10:30 a.m. In person or by an advocate. If you failed to attend to the sald court on the sald date, the matter will be heard and determined ex-parte.

(By the order of the Hon'ble court)
Sd/- **D. Hariprasad Yadav**
Advocate, Jangaon Town & Dist
Cell No. 9849062129

మృతుడి కుటుంబానికి చేయూత

రాయపర్తి, జనవరి 12 : మైలారం గ్రామానికి చెందిన ఈర్ల యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌తో పాటు ఆర్థికసాయం అందజేశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సురేందర్‌నాయక్, సుధాకర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, అఫ్రోజ్‌పాషా, సంపత్, ప్రసాద్, రవీందర్, ఎల్లస్వామి, యూసుఫ్, భిక్షపతి, రవి, మల్లయ్య పాల్గొన్నారు.



కాశీబుగ్గ : ఓసిటీలో స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, క్రీడాకారులు

నర్సంపేట : వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న యూత్ నాయకులు

సంగెం : తిమ్మాపురంలో వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

వివేకానందుడి చిత్రపటాలకు నివాళి

ఖానాపురం : అశోక్‌నగర్‌లో వివేకానంద విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎస్సై రఘుపతి

చెన్నారావుపేట : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నల్లబెల్లి : పూలమాల వేస్తున్న భట్టు సాంబయ్య

కాశీబుగ్గ/నర్సంపేట/చెన్నారావుపేట/ఖానాపురం/నల్లబెల్లి/వర్ధన్నపేట/పర్వతగిరి/సంగెం, జనవరి 12: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరంలో జిల్లా యువజన, క్రీడల అధికారి జ్యోతి ఆధ్వర్యంలో ఓసిటీలో క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. టీవీఎల్ సత్యవాణి, బీ అనిల్‌కుమార్, సుమన్, కుమారస్వామి, జే లింగమూర్తి, బీ మౌనిక, రాజేందర్, అహ్మద్ పాల్గొన్నారు. నర్సంపేటలోని మాదన్నపేట రోడ్డులో వివేకానంద చిత్రపటానికి యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, యూత్ నాయకులు సుభాష్, మోడం రామకృష్ణగౌడ్, పాక ప్రవీణ్, సంగినేని లకన్‌కుమార్, బూస రంజిత్, వినయ్ పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీహెచ్‌పీ చారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు రఫి, బాల్నె వెంకన్న, కుండె మల్లయ్య, కుసుమ నరేందర్, గొడిశాల సురేందర్ పాల్గొన్నారు. ఖానాపురం మండలం ధర్మారావుపేటలో శ్రీ చైతన్యయూత్ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి ఎస్సై రఘుపతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. విజేందర్, తోట రవికుమార్, ప్రశాంత్, శ్రీనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు. నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో వివేకానంద విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుడు బట్టు సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వీహెచ్‌పీ ఎస్ మండల అధ్యక్షుడు పులి రమేశ్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లందలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేశ్‌ఖన్నా, సా మాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి తదితరులు వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్‌లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు చేబెల్లి మహేందర్ ఆధ్వర్యంలో నివాళులర్పించి, పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి పెండ్యాల దయాకర్, ఉపాధ్యక్షులు గొల్ల పెల్లి సంతోష్, జలెందర్, సాయిరామ్, సంతోష్, రాజమహేందర్, దామోదరాచారి, దర్గయ్య, ప్రేమ్ చందర్ పాల్గొన్నారు. పర్వతగిరిలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. చిదురాల వేణుగోపాల్, ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, రంజిత్, యాకాంబ్రం, సాయి గుప్తా, అనిల్, శ్రీరామ్ పాల్గొన్నారు. సంగెం మండలం తిమ్మాపురంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అఖిల్‌యాదవ్, సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, మాజీ వైస్ఎంపీపీ బుక్క మల్లయ్య, మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి, సారంగపాణి, రాములు, అనిల్‌యాదవ్, దీపక్, అనిల్, ప్రదీప్, శ్రీకాంత్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

రాయపర్తి, జనవరి 12 : విద్యుదాఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలో ఆదివారం జరిగింది. మృతురాలి బంధువులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన గంగారపు ముత్తమ్మ(57) ఆదివారం ఇంటిని నీటితో కడుగుతూ స్విచ్‌బోర్డుపై లైటు వైర్లు పెడుతుండగా కరెంటు షాక్‌కు గురైంది. దీంతో కిందపడిపోయిన ఆమెను చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. మృతురాలి కుమారుడు గంగారపు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

రాజు(ఫైల్)

నెక్కొండ, జనవరి 12 : అప్పులబాధతో పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. నెక్కొండ ఎస్సై మహేందర్ కథనం ప్రకారం.. నెక్కొండకు చెందిన పొరండ్ల రాజు (37) కూతురు ఆరోగ్యం బాగా లేనందున ఆమెకు చికిత్సకు అప్పులు చేశాడు. అయినా కూతురు ఆరోగ్యం బాగుపడకపోవడంతో మనస్తాపం చెంది శనివారం పురుగులమందు తాగాడు. చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించగా రాత్రి మృతిచెందాడు. ఆదివారం మృతుడి భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్ ఉత్తమ అధ్యక్షుడిగా సారంగపాణి

పోచమ్మమైదాన్, జనవరి 12 : సీకేఎం కాలేజీ గ్రౌండ్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతం సారంగపాణికి ఉత్తమ వాకర్స్ అధ్యక్షుడిగా అవార్డు అందజేశారు. జిల్లాలోని 120 వాకర్స్ సంఘాలతో జరిగిన పోటీలో సారంగపాణి ఉత్తమ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. హనుమకొండలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆయనను అసోసియేషన్ ఏయూపీ తడక కుమారస్వామి పచ్చిముట్ల ఎల్లాగౌడ్, దేశిని లక్ష్మీనారాయణ, చీఫ్ కోఆర్డినేటర్ బూర రాంచందర్, జిల్లా కార్యదర్శి కూరాకుల భారతి అభినందించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నర్సంపేట, జనవరి 12 : పట్టణంలోని ద్వారకపేటకు చెందిన జక్కుల జగదీశ్ చెన్నారావుపేట సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ గత నెలలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదివారం పాఠశాల పూర్వ విద్యార్థులు పరామర్శించి, రూ.1.05లక్షల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కేతిరి జీవన్‌రెడ్డి, కేతిరి రంజిత్‌రెడ్డి, ప్రసాద్, చంద్రశేఖర్, సునిల్, అరుణ్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, లావణ్య, భవ్య పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

చెన్నారావుపేట, జనవరి 12 : మండల కేంద్రానికి చెందిన వజ్జెంతి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని రాజు స్నేహితులు ఆదివారం పరామర్శించారు. రూ.15వేల డిపాజిట్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాదాసి రమేశ్, నాగరాజు, మండల విక్రం, గొట్టె రాజేందర్, ఆకుల నాగరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి అమానుషం

సమావేశంలో మాట్లాడుతున్న నాగెళ్లి వెంకటనారాయణగౌడ్

నర్సంపేట, జనవరి 12 : యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేయడం అమానుషమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలను ధ్వంసం చేయడం మూర్ఖత్వమన్నారు. ప్రజా స్వామ్యంలో తప్పులను ఎత్తి చూపితే ప్రతి విమర్శ చేయాలి కానీ, కార్యాలయాలపై భౌతిక దాడులకు దిగడం సరికాదన్నారు. హోం మంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగడితే దాడులు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పాలనా వైఫల్యాలను ఎత్తి చూపిన ప్రతిపక్షంపై దాడి చేయడమే ఇందిరమ్మ రాజ్యమా? అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అరాచకాలకు చిరునామాగా మారిందని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ శివరాత్రి స్వామి, మద్దెల సాంబయ్య, సంపంగి సాలయ్య పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్లా ధర్మారెడ్డి

సంగెం, జనవరి 12 : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని మొండ్రాయి, చింతలపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. మొండ్రాయి మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు కడ్దూరి సంపత్ తండ్రి కడ్దూరి భద్రయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే, చాతాళ్ల జనార్దన్, పరికి వెంకటయ్య, చింతలపల్లి గ్రామానికి చెందిన బానోత్ స్వామి కుటుంబాలను కూడా పరామర్శించారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటూ, కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మ గడ్డ వెంకటేశ్వర్‌రావు, మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, కొనకటి మొగిలి, అనుముల ప్రతాప్, గండ్రకోటి రవి, ఇజ్జగిరి అశోక్, మన్సూర్‌అలి, బొమ్మ యుగేందర్ పాల్గొన్నారు.

తుమ్మ శంకరయ్యకు నివాళి

కరీమాబాద్, జనవరి 12 : పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషిచేసిన తుమ్మ శంకరయ్య సేవలు మరువలేనివని పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. తుమ్మ శంకరయ్య ఇటీవల మరణించగా ఆదివారం రంగశాయిపేటలోని పద్మశాలి సంఘ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుండు పూర్ణవందర్, పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, పసుపునూటి కోటేశ్వర్, గుండు శ్రీరంగం, దేవులపల్లి ప్రభాకర్, కోమాకుల పూర్ణకుమార్, దేవులపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

'నాగారాన్ని మండలం చేయాలి'

నెక్కొండ, జనవరి 10 : మండలంలోని నాగారం గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కోరారు. ఈ మేరకు సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మహబూబాబాద్‌లో కలిసి విన్నవించారు. నాగారంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం ఉందన్నారు. దీనికి వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

నర్సంపేట, జనవరి 12 : పట్టణంలోని వల్లభ్‌నగర్ మినీ స్టేడియంలో గోకా లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి గుంటి విజయలక్ష్మికి రూ.10.116, ద్వితీయ పాన్నం ప్రవంతి, పోచాల రాధిక ఇద్దరికి రూ.5,116, తృతీయ ముగ్గురికి రూ.3,116 చొప్పున, మరో 20 మందికి రూ.1000 చొప్పున నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు అందజేశారు. కాగా, జబర్దస్ ఫేమ్ వర్ష ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గంగిరెద్దుల విన్యాసాలు, బోగి మంటలు, హరిదాసుల కీర్తనలతో మినీస్టేడియం అందమైన రంగవల్లులతో చూపరులను ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో వనప్రేమి అవార్డు గ్రహీత గోక రామస్వామి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ట్రస్టు సెక్రటరీ గోక వినోద్‌బాబు-స్వప్న, రాములు, మహిళా సంఘాల బాధ్యులు నల్ల భారతి, చిలువేరు రజినీభారతి, పెండెం రాజేశ్వరి, కీర్తి రెడ్డి, అంజలి, కౌన్సిలర్ రాజు, రామానంద్, సాంబయ్య, రాజేందర్ పాల్గొన్నారు. కాగా, లక్నెపల్లికి చెందిన యువకుడు ఎంబాడి శివ ఇటీవల మృతిచెందగా గ్రామంలో ఏర్పాటు చేసిన అతడి విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి ఆవిష్కరించారు. అలాగే, క్యాంపు కార్యాలయంలో కురుమ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరించారు. తోకల శ్రీనివాస్‌రెడ్డి, కురమ సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడగొండ భిక్షపతి, కార్యదర్శి కంకల రాజ్‌కుమార్, అల్లి రవి, కోరె సుధాకర్, కంచె రాజు, కొమ్మ కిరణ్, కంచె రవి, చీర వెంకటనారాయణ, అమ్మ కిరణ్ పాల్గొన్నారు.

మచ్చాపురంలో..

గీసుగొండ : మండలంలోని మచ్చాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రథమ బహుమతి లక్క మాధవి, ద్వితీయ బుర్ర రచిత, తృతీయ బహుమతి రీషిత, ప్రత్యేక బహుమతులు సట్ల జ్యోతి, యశస్వినీకి మాజీ సర్పంచ్ బోటకుంట్ల ప్రకాశ్ అందజేశారు. నిర్వాహకులు వేల్పుల సురేశ్, జడ్జి శోభ, స్థానికులు రవికుమార్, యుగేంధర్, కుమారస్వామి, నిర్మల, జ్యోతి, , సరిత, మిథున్, శరత్, రీషి, సునీల్ పాల్గొన్నారు.

నర్సంపేట : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

గీసుగొండ : లక్క మాధవికి బహుమతి అందజేస్తున్న మాజీ సర్పంచ్

ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

కలెక్టర్ సత్య శారద

ఖిలావరంగల్, జనవరి 12 : వరంగల్ జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులకు అధికారులకు కలెక్టర్ డాక్టర్ సత్య శారద భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో సిరి సంపదలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

మార్కెట్‌కు మూడు రోజులు సెలవు

నర్సంపేట, జనవరి 12 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు మూడు రోజులు సెలవు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 13న బోగి, 14న మకర సంక్రాంతి, 15న కనుమ పండుగను పురస్కరించుకొని సెలవు ఉంటుందని పేర్కొన్నారు. తిరిగి 16 నుండి మార్కెట్ యార్డు కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. వ్యాపారులు, రైతులు విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

నవ తెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గడల రమేశ్

వరంగల్ చౌరస్తా, జనవరి 12 : నవ తెలంగాణ దివ్యాంగుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వరంగల్ చింతల్ ప్రాంతానికి చెందిన గడల రమేశ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్ నియామకపత్రం అందజేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రమేశ్‌కు ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తీర్మానం చేశారు. ఫోరంలో సభ్యుడిగా చేరిన నాటి నుండి ఆయన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడంతో పాటు సభ్యుల సంక్షేమానికి, ఫోరం అభివృద్ధికి విశేష కృషి చేసినందుకు గాను ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేశ్ యాదవ్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న టీపీఎఫ్ నాయకురాలు బీ రమాదేవి

మిల్లు భవనం కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

కాశీబుగ్గ, జనవరి 12 : వరంగల్‌లోని ఆజంజాహీ మిల్లు కార్మిక భవనం కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని టీపీఎఫ్ నాయకురాలు బీ రమాదేవి అన్నారు. కాశీబుగ్గలోని ఓ ఫంక్షన్‌లో హాల్‌లో ఆదివారం వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో న్యూడెమోక్రసీ బాధ్యుడు గంగుల దయాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కార్మిక భవనం కూల్చివేతకు బాధ్యులైన ఓం నమఃశివాయతో పాటు మిగిలిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్ర ప్రతాప్, జనగాం కుమారస్వామి, దుస్స రవి, ఇనుముల శ్రీనివాస్, ఆరెల్లి కృష్ణ, నున్న అప్పారావు, డాక్టర్ కొంతం కృష్ణ, అక్కెనపల్లి యాదగిరి, కాంపెల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రదర్శనలో దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్, కళాకారులు

గ్రామాల్లో డప్పు కళాకారుల ప్రదర్శన

నెక్కొండ, జనవరి 12 : మండలంలోని నెక్కొండ, దీక్షకుంటలో ఆదివారం డప్పు కళాకారులు ప్రదర్శన నిర్వహించారు. నెక్కొండలోని అంబేద్కర్ కూడలిలో నిర్వహించిన డప్పు ప్రదర్శనకు దళితరత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ హాజరై మాట్లాడారు. ఫిబ్రవరి 17న జిల్లా డప్పు కళాకారుల ప్రదర్శన సాగుతోందని కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ హాజరుపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు తడుగుల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కట్ట రాజశేఖర్, డప్పు కళాకారుల డివిజన్ ప్రతినిధి కొమ్ము కార్తీక్, మునిగె యాకయ్య, జంజాల యాకయ్య, చెరుకు వెంకటాద్రి, మనుబోతుల శ్రీశైలం పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

నర్సంపేట, జనవరి 12 : గ్రామాల్లో 18 ఏళ్ల నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని స్వీప్ నోడల్ ఆఫీసర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి, నర్సంపేట మండల ప్రత్యేక అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి అన్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. యువత ఓటు ప్రాధాన్యం తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 100 శాతం ఓటు హక్కును వినియ